**Bhuvanagiri MLA Pailla Shekhar Reddy visited AIIMS Bibinagar for his lab investigations;**

**Appreciated the patient care services**

# ఎయిమ్స్‌లో ఎమ్మెల్యేకు వైద్య పరీక్షలు

బీబీనగర్, న్యూస్‌టుడే: భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సోమవారం బీబీనగర్ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఇటీవల కుడి కాలు వేలికి గాయమై ఇబ్బంది పడుతున్న ఆయన సోమవారం ఎయిమ్స్ వైద్యులను సంప్రదించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆయనకు దాదాపు రెండు గంటల పాటూ పలు రకాల వైద్య పరీక్షలు చేశారు. వారం రోజుల తర్వాత తిరిగి పరిశీలించి అవసరమైతే కాలికి శస్త్రచికిత్స చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎయిమ్స్ రేడియాలజీ నిపుణులు డాక్టర్ అభిషేక్, ఆర్థోపెడిక్ వైద్యుడు మహేశ్వర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ అక్బర్, జక్కి నగేశ్, సంతోష్‌రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.



బీబీనగర్ ఎయిమ్స్ ఆసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, పక్కన వైద్యులు అభిషేక్, మహేశ్వర్‌రెడ్డి